



# ఒక్క అవకాశం ఇవ్వండి..!!

## ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటా..

- మీ నమ్మకాన్ని వమ్ము చెయ్యను..
- ఎవరికి ఏ అవసరం వచ్చినా అండగా నిలబడతా..
- నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు పెద్దన్నగా ఆదుకుంటా
- జిల్లా అధ్యక్షునిగా అందరికీ అందుబాటులో ఉంటా..
- ఒక్క అవకాశం ఇస్తే.. సంఘం సొంత భవనం స్థల సేకరణకు రూ.6లక్షల విరాళం
- ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు దారా రమేష్
- జిల్లా అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు
- జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన ఆర్యవైశ్య సంఘం నాయకులు, పెద్దలు



**కొత్తగూడెం, ఏప్రిల్21(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం ఆర్యవైశ్య మహాసభకు జరగనున్న ఎన్నికలకు జిల్లా అధ్యక్షునిగా పోటీ చేస్తున్న తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని, ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటానని, ఎవరికి ఏ అవసరం వచ్చినా అండగా నిలబడతానని, నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు పెద్దన్నగా ఆదుకుంటానని, జిల్లా అధ్యక్షునిగా అందరికీ అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో తోడుంటానని, ఒక్క అవకాశం ఇస్తే.. సంఘం సొంత భవనం స్థల సేకరణకు రూ.6లక్షల విరాళం ఇస్తానని, లక్ష్మీదేవిపల్లిలోని దారా ఫంక్షన్ హాల్లో నిరుపేదల ఆర్యవైశ్యుల కుటుంబ సభ్యుల వివాహాలకు ఉచితంగా ఇస్తానని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు దారా రమేష్ తెలిపారు. జిల్లా అధ్యక్ష పదవికి ఆదివారం దారా రమేష్ నామినేషన్ దాఖలు చేశారు. దారా రమేష్‌కు మద్దతుగా జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన ఆర్యవైశ్య సంఘం నాయకులు, పెద్దలు తరలివచ్చారు. ఈ సంరద్భంగా దారా రమేష్ మాట్లాడుతూ.. తండ్రి స్వతంత్ర్య సమరయోధుడు రామనర్శింహం చూపిన ఆశయాల బాటలో నడుస్తూ.. సొంతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టానని, ఒక్క అవకాశం ఇస్తే తండ్రి ఆశయాలను నెరవేర్చడమే కాకుండా సంఘం సభ్యుల సమస్యల పరిష్కారానికి శక్తివంఛన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. జిల్లా అధ్యక్షునిగా అవకాశం ఇస్తే సంఘానికి సొంత భవనం ఉండేలా శ్రమిస్తానని, సొంత భవనం ఏర్పాటు చేసుకునే వరకు లక్ష్మిదేవిపల్లిలోని తన కార్యాలయాన్ని సంఘం కార్యాలయంగా ఉపయోగించుకోవచ్చునని, తన పదవీకాలం అనంతరం కూడా భవనం పూర్తి కాకుంటే తర్వాత వచ్చే వారు సైతం తన కార్యాలయాన్ని ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. నిరుపేద ఆర్యవైశ్యుల కుటుంబాల వివాహాలకు ఉచితంగా దారా ఫంక్షన్ హాల్‌ను ఇస్తానని, సంఘం సొంత భవనానికి సొంత స్థలం ఉండేలా కృషి చేస్తానని, స్థలం సేకరణకు రూ.6లక్షల విరాళం కూడా ఇస్తానని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో 500 సభ్యత్వ నమోదులో నిరుపేదలకు సంబంధించిన 50 సభ్యత్వాలకు సంబంధించిన ఫీజును సొంత నిధులతో కడతానని స్పష్టం చేశారు. అంతేకాకుండా పార్టీతో సంబంధం లేకుండా ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు ఎవరైనా ఎన్నికల పోటీలో నిలబడితే వారికి అండగా నిలబడి వారి గెలుపులో ప్రధాన భూమిక పోషిస్తామని తెలిపారు. జిల్లాలో నిరుపేదల ఆర్యవైశ్యులను గుర్తించి సంఘం మహాసభ నుంచి వచ్చే అన్ని రకాల మౌళిక సదుపాయాల కల్పనకు పాటుపడతానని, వారి అభివృద్ధికి జిల్లా అధ్యక్షునిగా అవకాశం ఇస్తే కట్టుబడి ఉంటానని, ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని దారా రమేష్ తెలిపారు.

ఎద్దలు అనేకమంది వారి అడుగుజాడల్లో నడుచుకుంటూ వారి సలహాలు తీసుకుంటూ ఎవరికీ ఏ అవసరం వచ్చినా కూడా వారికి ఈ రెండు సంవత్సరాల సమయంలో నా బాధ్యత ఖచ్చితంగా నెరవేరుస్తానని తెలిపారు. తన నామినేషన్ కార్యక్రమానికి హాజరై మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య కౌన్సిల్ మిత్రులందరికీ ఈ ఒక్కసారి ఒక్కసారి మాత్రం నాకు అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు.

